WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-2-2025



02

## అధికారులు సమర్ధవంతంగా పని చేయాలి

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్ధవం తంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.






05

## ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్‌కార్డ్‌ల పంపిణీ

టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19 మహా : అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన మరియు రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు మరియు మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.



06

## పట్టా భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

- పంటను ధ్వంసం చేసి మట్టితో మూసేశారు
- న్యాయం కోరుతూ రైతుల ఆందోళన
- రైతుల ఆవేదనకు ఆదరణ లేకపోతే మరణమే శరణ్యం

రైతుల హక్కులు తుంగలో తొక్కుతూ, వారికొచ్చే నష్టాన్ని లెక్క చేయకుండా వ్యవస్థ వ్యవహరిస్తే, న్యాయం ఎక్కడ వెతకాలి? ముదిగొండ మండల పరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన రైతులు కర్నెబాబు, వీరబాబు సోదరులు అనుమతి లేకుండా వారి భూమిలోకి చొరబడి అక్రమంగా రోడ్డు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



08

# శోభాయమానంగా శోభాయాత్ర

## హిందూ సామ్రాజ్య విస్తరణకు శివాజీ స్ఫూర్తి

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భం గా హిందూ ఏకతా బైక్ ర్యాలీ

దేశ భద్రతకు ఐక్యత కీలకం: హిందూ వాహిని నేత సాదు వెంకట రెడ్డి

ఖమ్మం, మహా

ఖమ్మం జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని బుధ వారం హిందూ ఏక్తా బైక్ ర్యాలీ, శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ మీదుగా బయలుదేరిన ర్యాలీ వైరా నుండి జమ్మిబండ వరకు విజయవంతంగా కొనసాగింది. బైక్ ర్యాలీలో వేలాది మంది హిందూ యువకులు పాల్గొని తమ భక్తి, అభిమానం వ్యక్తం చేశారు. హిందూ వాహిని రాష్ట్ర సభ్యులు సాదు వెంకట రెడ్డి ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య స్థాపనలో చేసిన అత్యద్భుత సేవలను కొనియాడారు.

### ఐక్యతకు శివాజీ ప్రేరణ

- సాదు వెంకట రెడ్డి మాట్లాడుతూ, "ఒకప్పటి ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల అమానుషంగా మత మార్పిడి కొనసాగుతున్న సమయంలో ఛత్రపతి శివాజీ తన సాహసం, ధైర్యంతో హిందూ సామ్రాజ్యాన్ని విస్తరించి హిందూ ధర్మాన్ని కాపాడారు.
- ఆయన చూపిన ధైర్యసాహసాలతోనే నేటి భారతదేశం హిందూ సంప్రదాయాలకు పట్టం కట్టగలుగుతోంది," అని అన్నారు.

### దేశ భద్రతకు కీలకం

- ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరగడానికి రాజకీయ పార్టీల అసమర్ధతే కారణమని, దేశంలోని కుహన లౌకికవాదులు హిందూ ధర్మాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని సాదు వెంకట రెడ్డి ఆరోపించారు.
- పాకిస్థాన్ వంటి దేశాలను ఉపేక్షించడం ముప్పుగా మారుతోందని, దేశ భద్రత కోసం ప్రతీ పౌరుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.



FOLLOW: @ANNTELUGU
20-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# అధికారులు సమర్ధవంతంగా పని చేయాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాచలం, ఫిబ్రవరి 19, మహా:** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం ఎస్పీ భద్రాచలం మరియు పాల్వంచ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని ఆయన పరిశీలించారు.

# చేగొమ్మలో ఘనంగా ఎంపీ రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు



**కూసుమంచి , ఫిబ్రవరి 19, మహా:** కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సురేష్ మాట్లాడుతూ.... పూర్వం మన చేగొమ్మ గ్రామంలో నివసించిన రామసహయం సురేందర్ రెడ్డి ముద్దుల తనయుడే రఘురాంరెడ్డి అని,ఈ గ్రామంలో జన్మంచిన వ్యక్తి మన జిల్లాకు ఎంపీ గా భాద్యతలు నిర్వహించడం మన గ్రామస్థుల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.గతంలో గ్రామంలో వారి హయాంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, ప్రస్తుతం కూడా మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.మన గ్రామానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్న రామసహాయం కుటుంబానికి మద్దతుగా నిలుస్తూ అన్ని విధాలుగా అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పులిహెూర పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో...నెలకొండ పల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొండపర్తి సురేష్, చెగోమ్మ మాజీ సర్పంచ్ రెడ్డీమల్ల రవణమ్మ వెంకన్న, మాజీ సర్పంచ్ నర్రా సితారాములు, మాజీ ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు బోలికొండ శ్రీనివాస్, మల్లిడి సత్యనారాయణ,మద్దినేని వెంకన్న కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**బోనకల్, ఫిబ్రవరి 19, మహా:** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య,ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్ బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ఏ రోజు మెనూ ఆరోజు తప్పక పిల్లలకు వడ్డించాలని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. తాసిల్దార్ పున్నం చందర్ వంటసామాగ్రిని పరిశీలించారు.మంచిగా వండుతున్నారా? కూరలు బాగున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలు చక్కగా భోజనాలు ఉన్నాయని సమాధానం చెప్పారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు,రికార్డులు, విద్యార్థుల హాజరు పరిశీలించారు.అదే విధంగా పాఠశాలల ఆవరణ పరిశుభ్రత,వంటగది ఆవరణ పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి,సిబ్బంది ఉన్నారు.



# దళిత జవాన్‌పై దాడి





**పోలీసుల తీరుపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం**

**దళితులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు**

**న్యాయం కోసం కదిలిన ఎమ్మార్పీఎస్**

**వైరా, ఫిబ్రవరి 19, మహా:** చింతకాని మండలం నాగులవంచలో జరిగిన ఘర్షణలో దళిత యువకులపై పోలీసులు అన్యాయంగా వ్యవహరించారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా ఉమ్మినేని రమేష్ అనే వ్యక్తి పోలీసులను ఉపయోగించుకుని, దళిత యువకులపై అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు.

### పోలీసుల అండతో నేరచరిత్ర కలిగిన వ్యక్తి దళితులను వేధిస్తున్నాడు

ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రకారం, ఉమ్మినేని రమేష్ అనే వ్యక్తి చింతకాని పోలీస్ స్టేషన్‌ను అడ్డాగా చేసుకుని, తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాడు. పోలీసుల సహాయంతో అమాయకులపై కేసులు పెట్టిస్తూనే, తన నేర చరిత్రను దాచిపెడుతున్నాడు. గతంలో కూడా వివిధ నేరాలలో అతనిపై కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, కొలిగిపోగు వెంకటేశ్వర్లు, తురుగంటి అంజయ్య, కోట హనుమంతరావు, గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మినేని రమేష్‌పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి

ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు - "ఉమ్మినేని రమేష్‌ను వెంటనే అరెస్టు చేయాలి. అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి. అలాగే, చింతకాని ఎస్సై, వైరా సీఐలపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టాలి. రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే, ఎమ్మార్పీఎస్ అధినేత మందా కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం."

### న్యాయం కోసం కదిలిన ఎమ్మార్పీఎస్

వైరా ఏసీపీ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయ కులు, తమ డిమాండ్లను స్పష్టం చేశారు. నేర చరిత్ర కలిగిన ఉమ్మినేని రమేష్ పోలీసుల అండతో దళితులను వేధిస్తే ఊరుకోమని హెచ్చరించారు. రెండు మూడు రోజులు వేచి చూస్తామని, అవసరమైతే రాష్ట్ర స్థాయిలో పెద్ద ఉద్యమానికి సిద్ధమవుతున్నామని తెలిపారు.

## అశ్వారావుపేటలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, మహా:** అశ్వారావుపేట మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు అందించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక నాయకులు రఘురాం రెడ్డి సేవలను ప్రశంసిస్తూ ఆయన ఇంకా పెద్ద స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చింతకాని, ఫిబ్రవరి 19 మహా:** హిందువుల ఆరాధ్య దైవం, హిందు కాషాయ వీరులకు స్ఫూర్తి, 16 సంవత్సరాల వయసులోనే కోటను జయించిన వీరుడు, దాదాపుగా 300 పై చిలుకు యుద్ధాలను జయించిన మారాట ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈరోజు నాగులవంచ గ్రామం మెయిన్ సెంటర్లో చింతకాని మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి, పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు గారు వచ్చారు.వారు మాట్లాడుతూ తన పరిపాలనలో నీచులు మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే, అతి కిరాతకంగా శిక్షించే వాడని, మహిళలకు ఎంతో ధైర్యంగా, ఒక పెద్ద అన్నగా శివాజీ ఉండేవారని, యువత చత్రపతి శివాజీ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనగాని రామారావు, కుందాం అనంతరెడ్డి, వందనం సర్పంచ్ కొలిపెల్లి శ్రీను,చింతల తాతరావు, చింతల కృష్ణ, బక్క సత్యమూర్తి, జొన్నలగడ్డ రామారావు, పసుపులేటి శ్రీను,చింతల నరేష్ యువకులు మంద నాగ, సంపత్, సాయి మహేష్, శివ,ఖాసీం, కృష్ణ పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో సమాజం ముందుకు సాగాలి



**కామేపల్లి ఫిబ్రవరి 19 (మహా ):** ఈ సమాజానికి యువతకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడని బిజెపిపార్టీ మండల అధ్యక్షులు జరుపుల రామారావు అన్నారు బుధవారం మండల కేంద్రంలో శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ పరిపాలనలో క్రమశిక్షణ కలిగి ఉండి రాజ్యాన్ని ముందుకు తీసుకెళ్లిన రాజు అని గుర్తు చేశారు నేటి పాలకులు సమాజం ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుతూ అభివృద్ధి పదం వైపు ముందుకు సాగాలని కోరారు యువత శివాజీ ఆశయాలు అధ్యయనం చేసి ఆ ప్రయాణంలో సాగాలని తెలిపారు ఆంగ్లేయుల పాలన కంటే ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సంప్రదాయాలను అనుసరించి హిందూ ధర్మాన్ని కాపాడారు అన్నారు ముస్లిం రాజులు హిందూ ఆడబిడ్డలకు చరచే వాళ్ళు కొన్ని వేల దేవాలయాలను పడగొట్టారు అలాగే ఎన్నో ఘోరాలకు పాల్పడిహిందువులను చిత్రహింసలకు గురిచేశారు అన్నారు అది సహించలేకముస్లిం రాజులకు ఎదురొడ్డి నిలబడి పోరాడిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో గీతాంజలి పాఠశాల డైరెక్టర్ దయానంద్ గిరిజన రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ రాష్ట్ర నాయకులు బాగం రంగారావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలూరి రామచంద్రయ్య కొమ్మినేని భద్రయ్య బాగం రామారావు వల్లభనేని శేషయ్య కొమ్మినేని సత్యనారాయణ విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు హనుమంతరావురాము ఈరబోయేన మదారు తదితరులు పాల్గొన్నారు

మహా పత్రిక

ANN తెలుగు


# ఆర్టీసీ సమ్మె కేసు కొట్టివేత

## న్యాయ పోరాటానికి విజయం



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 19:మహా:** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా 2019లో 55 రోజుల పాటు జరిగిన సమ్మె నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ ప్రభుత్వం నమోదు చేసిన కేసును ఖమ్మం కోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఐదు సంవత్సరాల న్యాయ పోరాటానికి తెరపడింది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో 55 రోజులు సమ్మె చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో, ఖమ్మానికి చెందిన మహిళా కండక్టర్ నీరజా తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. నీరజా మరణం అనంతరం సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చోటాబాబు, తాజుద్దీన్ తదితరులు మృతదేహాన్ని ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉంచి నిరసన చేపట్టారు. ఈ నిరసనలో పాల్గొన్న నాయకులపై 2020లో సి.సి.124 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఐదు సంవత్సరాల పాటు ఖమ్మం ఫస్ట్ ఎడిషన్ సివిల్ కోర్టులో వాదనలు జరిగాయి. నాయకుల తరపున ఓరుగంటి శేషగిరిరావు, ఏడునూతల శ్రీనివాసరావు వాదనలు వినిపించగా, వాటిని పరిశీలించిన ఫస్ట్ ఎడిషన్ జడ్జి రజని ఈ కేసును కొట్టివేసింది. తీర్పు నేపథ్యంలో న్యాయవాదులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎంపీ పుట్టిన రోజు వేడుకలు





**కూసుమంచి, ఫిబ్రవరి 19, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసిన నాయకులు ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలంటూ శుభాకాంక్షల తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దిన్, జూకూరి గోపాల్ రావు, పెండ్ర అంజయ్య , బజ్జూరి వెంకట్ రెడ్డి, యడవల్లి రాంరెడ్డి, మాదాసు ఉపేందర్, రామసహాయం బాలకృష్ణా రెడ్డి, లింగారెడ్డి, భీష్మాచారి, చాట్ల పరుశురాం, కంచర్ల జీవన్ రెడ్డి, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, బొంగా నాయక్, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, విష్ణు, కణతాల నాగయ్య, బానోతు రాంకుమార్, నలజాల ఉపేందర్, మల్సూరు, శేఖర్ రెడ్డి, తంగెళ్ళ చంద్రయ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

## ప్రేమించి మోసం చేసిన యువకుడిపై కేసు

**కారేపల్లి, మహా:** ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని మోసం చేసిన యువకుడిపై బుధవారంకారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోద్కైంది. పోలీసుల కథనం ప్రకారం కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన కిరణ్‌సాయి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని రెండు ఏండ్లు వెంట పడ్డాడు. ఇప్పుడు పెళ్ళికి నిరాకరించటంతో పాటు, యువతి ఇంటి ఎదుట తన మిత్రులతో కలిసి గొడవ చేశాడు. దీంతో యువతి కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు యువకుడితో పాటు గొడవ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

**మణుగూరు, ఫిబ్రవరి19,మహా:** మణుగూరు మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని మణుగూరు సి ఐ సతీష్ తెలిపారు.బుధవారం రామాంజవరం మరియు చినరావిగూడెం గ్రామాల్లో అక్రమంగా గోదావరి నుండి ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేసామన్నారు. ఎటువంటి పరిమితులు లేకుండా ఇసుకని తరలిస్తే వారిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## రోగులకు పాలు, పండ్లు పంపిణీ





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 మహా:** బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని మానసిక దివ్యాంగుల పునారావస కేంద్రంలో మరియు ప్రభుత్వ హస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోడేపొంగు ప్రశాంత్, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం, కాసాని వెంకటేశ్వర్లు, పగిడికత్తుల శ్రీకాంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, పెద్దపాక వెంకటేశ్వరరావు, కుక్కల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటల పరిశీలన



**కూసుమంచి, ఫిబ్రవరి 19,మహా:** కూసుమంచి మండలం లోని ఈశ్వరమాదారం గ్రామంలో వరి పొలాలను కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి ఈనే దశలో ఉందని , అక్కడక్కడా అగ్గి తెగులు , కాండం తొలిచే పురుగును గమనించడం జరిగిందని తెలిపారు.కాండం తొలిచే పురుగు అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయి. ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం ,కరువు పరిస్థితులు ,తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ,సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే తక్కువ , నత్రజనికి సంబంధించిన ఎరువులను మోతాదుకు మించి వాడటం ఈ పురుగు ఉధృతికి అనుకూలమైన పరిస్థితులు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో, ఈ పురుగు ఎక్కువగా ఆశించే అవకాశముంటుంది. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గ్రుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు లేదా లింగాకర్షక బుట్టలలో వారానికి బుట్టకు 25-30 మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.ఉధృతిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలి. వరిలో అగ్గితెగులు గమనించినట్లయితే ట్రైసైక్లోజోల్ మందును పిచికారి చేయాలనీ తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని గమనించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 మహా:** చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ మాట్లాడారు...ధైర్యానిక, దేశ భక్తికి ధీరత్వానికి, దైవ భక్తికి మారుపేరు శివాజీ అని పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షకుడు అన్నారు. ఆయన చూపిన సహాసాలు స్పూర్తి కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, ఎండీ.షర్పోద్దీన్, గెల్లా చక్రపాణి, తొగాటి నాగచారీ, కళ్యాణం నాగేశ్వరరావు, కొండా హర్ష, కంటు గోపి, తోళ్ల నాగరాజు, బాజా రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19 మహా :** విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల లోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్) లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించిన కలెక్టర్ రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

### పోషకాహారాన్ని అందించాలి

మునగ మరియు కరివేపాకు ను వంటలలో ఉపయోగిస్తున్నారా అని అధికారులను అడిగి, విద్యార్థులకు ఆహారంలో వీటిని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి వంటలో ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం మరియు రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్ మరియు రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్ కార్డుల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19 మహా :** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన మరియు రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు మరియు మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల గృహ మరియు వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులో కు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఆలుపేరుగని పోరాట యోధుడు శివాజీ



**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 19, మహా:** ఖమ్మం1టౌన్ బిజెపి పార్టీ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ముస్తఫా నగర్ , గుర్రాల బొమ్మల సెంటర్ నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి , సన్నే ఉదయ్ ప్రతాప్ , శీలం పాపారావు లు పాల్గొని పూలమాలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సరస్వతి , శేఖర్ , వీరభద్రం , సుధాకర్ , రాజేష్ గుప్తా , కిరణ్ , ప్రసాద్ , వీరాస్వామి , వెంకట్ , శివ , రిగాన్ , శ్రీకృష్ణ , సతీష్ , టౌన్ నాయకులు శ్యామ్ రాము , ఖాదర్ , జగదీశ్ , ఫణికుమారి , మాధురి , నాగమణి , స్వర్ణ , పాపారావు , సాయిరాం , శంకర్ , మణికంఠ , రామారావు , శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## భద్రాచలంను జల సమాధి చేసేందుకే పోలవరంకు నిధులు పెంచిన కేంద్రం



**మహా భద్రాచలం:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ, భద్రాచలం ప్రాంతాన్నిజలసమాధి చేసేందుకే కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు పెంచిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు.

## ఓబీసీ నగర కార్యవర్గ నియామక పత్రాలు అందజేత



**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 19, మహా:** ఖమ్మం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినా కర్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ నగర ఉపాధ్యక్షులు గా బత్తుల వీరబాబు, దనాల కోట రవి కుమార్, మాదారపు హరినాథ్, 2 టౌన్ అధ్యక్షులుగా కాశిని శ్రీనివాసరావు లుగా నియమింప బడిన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీ లదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు.

## నిరసన శిబిరాన్ని సందర్శించిన బిజెపి నాయకులు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 19: మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ కాలనీ వాసులు సింగరేణి కాలుష్యానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నిరసనకారులకు సంఘీభావం తెలుపుతూ గ్రామస్తుల సమక్షంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డితో చరవానితో గ్రామస్తుల కాలుష్య సమస్యలను వివరిస్తూ వారికి అండగా ఉండాలని కోరారు. అంబేద్కర్ నగర్ కాలనీవాసులు న్యాయమైన పోరాటం చేస్తున్నారని, కాలుష్యం విడుదల చేసే సింగరేణి శైలో బంకర్ ను జనావాసాలకు దగ్గరగా నిర్మించడం ముమ్మాటికి సింగరేణి యాజమాన్యం దుశ్చర్య అని ప్రజా ప్రాణాలను నిర్లక్ష్యపెట్టడం ప్రభుత్వాలకు సరికాదని అన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీవాసుల సమస్యను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కాలనీ కమిటీ సభ్యులను మంత్రిని కలిసి తమ ఇబ్బందులను విన్నవించుకునే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, ఇ.వి రమేష్, వీరం రాజు, సుదర్శన్ మిశ్రా, పాలకొల్లు శ్రీను, రహమతుల్లా, మట్ట ప్రసాద్, అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలానికో నమునా ఇందిరమ్మ ఇల్లు



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 19:మహా:** ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం



**మహా భద్రాచలం:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది చేయూతని పొందుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భద్రాచలం పట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కే.ఎం. ఎల్ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, రోటరీ క్లబ్ భద్రాచలం సెక్రటరీ ధనకొండ రాఘవయ్య,ధనకొండ ప్రసన్న పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలు



**ముదిగొండ ఫిబ్రవరి 19 మహా :** మండల కేంద్రమైన ముదిగొండలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎంపీ రఘురాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందరపు శ్రీనివాసరావు,జూలకంటి సంజీవరెడ్డి కందుల రంగారావు,రావులపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ ఖాసీంబాబు,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ తోటమల్ల ఉదయ్ రాజు, వట్టికూటి సైదులుగౌడ్,కట్టకూరి ఉమారావు, కొమ్ము ఉపేందర్,న్యూలక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలివేరులో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన





**చర్ల, ఫిబ్రవరి19,మహా:** చర్ల మండలంలోని కలివేరు గ్రామంలో సీఎస్ఐ పౌలు చర్చి నిర్మాణానికి డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ కె. పద్మారావు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం తేగడ ,లింగాపురం గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చిని,లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ కల్వరి చర్చిని జోసఫ్ ప్రారంభించారు. కార్యక్రమంలో చర్ల పాస్టేట్ కమిటీ చైర్మన్ రెవరెండ్ ఎల్. జెర్మియా, తేగడ, చర్ల ఫాస్టేట్ కమిటీ కార్యదర్శులు టి. అజయ్, ప్రభుదాస్, కోశాధికారులు, జేమ్స్ స్టోన్, నిట్టరాజు లు పాల్గొన్నారు.

## వనవాసీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**చర్ల, ఫిబ్రవరి19,మహా:** వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన బత్తినపల్లి, బట్టిగూడెం గ్రామాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో పాల్గొన్న 62 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేష్ చర్ల ప్రఖండ ప్రముఖ్ గొందిశోభన్ బాబు మండల ప్రముఖ్ ఇప్ప రాజు, బండారి జగదీష్ వనవాసి, యాసం, నగేష్, కొమరం అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

**పంటను ధ్వంసం చేసి మట్టితో మూసేశారు**

**న్యాయం కోరుతూ రైతుల ఆందోళన**

**రైతుల ఆవేదనకు ఆదరణ లేకపోతే మరణమే శరణ్యం**

**ముదిగొండ - మహా:** రైతుల హక్కులు తుంగలో తొక్కుతూ, వారికొచ్చే నష్టాన్ని లెక్కచేయకుండా వ్యవస్థ వ్యవహరిస్తే, న్యాయం ఎక్కడ వెతకాలి? ముదిగొండ మండల పరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన రైతులు కర్నెబాబు, వీరబాబు సోదరులు అనుమతి లేకుండా వారి భూమిలోకి చొరబడి అక్రమంగా రోడ్డు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌన అనుమతితో సాగుతున్న ఈ అడ్డదారిలో రైతుల పంటను నాశనం చేసి, వారి కష్టానికి పూడుపెట్టేలా మట్టితో కప్పేసిన తీరుకు రైతు వర్గం ఆగ్రహంతో రగులుతోంది.

### పట్టా భూమిలోకి బుల్డోజర్లు - కన్నీట్లో రైతులు

బాధిత రైతుల వివరాల ప్రకారం, కమలాపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 178/3, 178/2లలో చెరో 5 ఎకరాల వ్యవసాయ భూమి తమ సొంతమని, దీనికి తగిన పట్టాలు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. తండ్రి కాలం నుంచి 40 ఏళ్లుగా సాగుచేస్తున్న ఈ భూమిలో, ఇటీవల అయ్యగారిపల్లి ఎస్సీ కాలనీ నుంచి వెంకటాద్రి చెరువు వరకూ పంచాయతీ రాజ్ శాఖ నిధులతో రోడ్డును నిర్మించేందుకు మంజూరు చేశారు. అయితే సంబంధిత అధికారులు, భూమి యజమానులకు కనీస సమాచారం లేకుండా, నష్టపరిహారం ప్రకటించకుండా, అనుమతులు పొందకుండా నేరుగా పనులు ప్రారంభించడం గమనార్హం.

### కంట నీరు తుడవకుండానే తారు రోడ్డు!

నెల రోజులుగా రోడ్డు పనులు కొనసాగుతున్నా, బాధిత రైతులకు సమాచారం కూడా ఇవ్వకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. తమ పొలాల్లోకి వెళ్లిన రైతులు పంట నాశనమైపోయిన దృశ్యాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. తాము అధికారులను, గుత్తేదారును వేడుకున్నా, పనులు ఆపకుండా తమ భూమిలోనే రోడ్డు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.





### ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

పంట నాశనం జరిగిన వెంటనే రైతులు ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత ఎల్జిబిత్, అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పట్టా భూముల్లో రోడ్డు వేయాలంటే నష్టపరిహారం చెల్లించి భూమిని తీసుకోవాలి. కానీ, ఇక్కడ ఆ ప్రాసెస్ లేకుండానే కబ్జా చేయడం అత్యంత దౌర్జన్యమని బాధితులు మండిపడ్డారు.

### నష్టపరిహారం లేకుండా భూమిని ఎలా తీసుకుంటారు?

రైతులు తమ పొలంలో గ్రావెల్‌ను కూడా తీసుకెళ్లి రోడ్డు పనులకు వాడుతున్నారని, ఇది మరీ దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు లాభం లేకపోతే రైతు బాధ పట్టదా? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలే చట్టమా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### న్యాయం లేకపోతే మరణమే శరణ్యం

ఈ వివాదంపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తమకు న్యాయం చేయకపోతే రైతు కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం భూమి సమస్య మాత్రమే కాదు, రైతు జీవితాన్ని నాశనం చేసే వ్యవస్థల దౌర్జన్యానికి నిదర్శనం

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 మహా:** గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ విమర్శించారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకుంటూ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. పంట ఉత్పత్తుల ఎగుమతుల్లో విదేశీ ఎగుమతుల సుంకాన్ని ప్రభుత్వం పెంచుకున్న రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఫలితంగా మిర్చి పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న సమర్థ విధానాల ఫలితంగా రైతులకు తమ పండించిన పంటలకు



గిట్టుబాటు ధరలు లేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి

**ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు** | **నష్ట నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు** | **ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి** | **కలెక్టర్ ముజమ్మిల్**

**ఖమ్మం, ఫిబ్రవరి -19: మహా:** వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



### అవగాహన కలిగి ఉండాలి

**వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.**

### ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలి

**జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకో వాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకో వాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.**

## పురోహితులకు పంచాంగాల అందజేత

**కారేపల్లి, మహా:** కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాధపాలెం మండలాల అర్చక పురోహితులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాలను కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అందజేశారు. బుధవారం కారేపల్లి శివాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాసశర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అర్చక పురోహితులకు పంచాంగాలు బహుకరిస్తున్న సురేందర్ రెడ్డిని పురోహిత సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ, కార్యదర్శి గణపతిబోట్ల లక్ష్మీనారాయణశర్మ, పురోహితులు గోదావరి భువనేశ్వరి ఈశ్వర శాస్త్రి, కొండపల్లి



శ్రీనివాస్ శర్మ, భైరవభట్ల సాయిరామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో బోయిన వేణు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 మహా :** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో బోయిన మల్లేశ్వరి-వెంకటేశ్వర్లు కుమార్తె ప్రధానం కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొని షణ్ముఖ ప్రియా ను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు నంబూరి నరేష్ నేలకొండపల్లి మండల బిసి సంఘం అధ్యక్షుడు బోయిన రేణుకా రావు బోయిన పిచ్చయ్య గాలం వీరబాబు పతానపు గోపయ్య బోయిన చందర్రావు లింగం వేణు తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలే బరితెగించిన దొంగలు

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలో దొంగలు రెచ్చిపోయారు. బుధవారం పట్టపగలు ఇందిరా మార్కెట్ సెంటర్ లోని ఒక షాప్ వద్దకు వచ్చిన ఇద్దరు దొంగలు వాటర్ బాటిల్ కొనుగోలు చేశారు. షాప్ లో ఉన్న మహిళ వాటర్ బాటిల్ చేతికి ఇచ్చే సమయంలో ఆమె మెడలోని సుమారు ఏడు తులాలు బరువుగల రెండు బంగారు చైన్స్ బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. వెంటనే మహిళ కోలుకుని 100 కు డైల్ చేసి చెప్పడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. సి సి కెమెరాలు ఆధారంగా దొంగలను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పట్టపగలే జనాలు ఎక్కువగా తిరిగే ప్రాంతంలో దొంగలు తెగబడటంతో వ్యాపారులు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో క్రీడా పోటీలు

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 19, మహా:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి క్రీడా, సాహిత్య, మరియు ఆటల పోటీలు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 19 నుండి 21 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు జోన్లకు చెందిన బోధన సిబ్బంది ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్రీడా పోటీలు, సాహిత్యపరమైన అంశాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



## ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**కామేపల్లి ఫిబ్రవరి 19 (మహా ):** సంఘ విద్రోహ శక్తుల అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి అన్నారు బుధవారం ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ నేర సమీక్ష సమావేశం కామేపల్లి పోలీస్ స్టేషన్లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని సూచించారు. పాత కేసుల్లో పురోగతిని సాధించాలని ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలా గ్రామాల్లో యువకులు గంజాయి ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసు అధికారులు జాగ్రత్తగా వ్యవహరిస్తూ అట్టి వారిపై గట్టి నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి, కూసుమంచి, ఖమ్మం రూరల్ ముదిగొండ సీఐ లు తిరుపతిరెడ్డి, సంజీవ్, రాజు, మురళి, కామేపల్లి ఎస్సై సాయి కుమార్ పలువురు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ విజయవంతం

**ఖమ్మం సిటీ , ఫిబ్రవరి 19, మహా:** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఆరోగ్యానికి మంచిదని , ప్రతి రోజూ ఏదో ఒక ఆట ఆడుతూ ఉంటే ఉత్సాహంగా ఉంటారని, యువత సోషల్ మీడియా , మొబైల్స్ కి దూరంగా ఉండి మైదానం కి దగ్గరగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు . చదువుతో పాటు ఆటలు కూడా యువతకు చాలా ముఖ్యమని వివరించారు . నెహ్రూ యువకేంద్ర మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు . ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నందు గెలుపొందినవారికి విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ ఉదయ్ కుమార్ , ఆత్మీయ అతిథి నెహ్రా యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్ , కోచ్ అక్బర్ బహుమతులు అందించారు .



## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో హరిత కన్వెన్షన్ హాల్ నందు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు, వైరాఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్, భూక్యా శ్రీనివాస్ నాయక్,ఎస్.కె సాబీర్ పాషా, నాగ సీతారాములు, ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు గిరిజన సంఘాల ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమాన్ని పూజారి భోజ్య నాయక్ జరిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాజకీయ హత్యలు లేని సామాజిక వర్గంగా, వ్యవసాయం ప్రధానంగా జీవించే బంజారాల తో నాకు ఏళ్లుగా అనుబంధం ఉందని పేర్కొన్నారు, అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ అన్నీ కుల సంఘాల నాయకులు ఐక్యత తో వెనుక బడిన వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలనీ పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీమీట్‌లో మెరిసిన ఖమ్మం వాసి



**చింతకాని, ఫిబ్రవరి 19 మహా:** రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు... అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రం అగ్రబాగాన నిలిచింది.. ఈవెంట్లో తెలంగాణ పోలీస్ బృందాలకు 6స్వర్ణం, 4రజతం,8 కాంస్య పతకాలు దక్కాయి... ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికీ చెందిన మోర్ల మాధవ రావు మోర్ల కృష్ణ పేద కుటుంబానికి చెందిన మాదవ రావు ఎన్నో కష్టాలు పడి బాగా చదువుకొని పోలీసు ఉద్యోగం సాధించరు , గ్రామంలోని చిన్న హొటల్ నడుపుకుంటూ తల్లిదండ్రులు జీవనోపతి సాధిస్తున్నారు ....కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో ఆల్ ఇండియా పతాకం రావడం గర్వకారణం గా ఉందని అలాగే జిల్లా ఖ్యాతిని పెంచారని జిల్లా వాసులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు.

## కారేపల్లిలో ఘనంగా సేవాలాల్ జయంతి



**కారేపల్లి, మహా:** అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన ఆచరణవాది సంతు సేవాలాల్ మహారాజ్ అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలో సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బోగ్ బండారో నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుగా ప్రకటించి అధికారికంగా నిర్వహించటం హర్షనీయమన్నారు. జాతిని ఐక్యం చేసి హక్కులకోసం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ అని అన్నారు. ఆయన చూపిన మార్గం అనుసరనీయం, ఆచరనీయమన్నారు. అంతకు ముందు సేవాలాల్ వేడుకవద్దకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా చేరుకున్నారు. బంజార సంప్రదాయ నృత్యం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో ల్కెవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ జాదవ్, సేవాలాల్ కమిటీ అధ్యక్షులు బానోత్ హీరాలాల్, ల్కెవ్ భద్రాద్రి జోనల్ ఇంచార్జి బానోత్ బాలునాయక్, బానోత్ దేవ్లానాయక్, గుగులోత్ శ్రీను, దారావత్ భద్రునాయక్, బానోత్ రూప్లానాయక్, వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు, కేలోత్ రాములు, అజ్మీర నరేష్, భూక్యా శివ, వాంకుడోత్ గాంధీ, అజ్మీర ఈర్యనాయక్, బానోత్ రాములు, వాంకుడోత్ గాంధీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

## నిర్బంధాలు ఎదిరించి పోరాడిన కార్యకర్త గంగాధరణి



**కారేపల్లి, మహా:** సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలు ఓర్వలేని శక్తులు ఎన్ని నిర్భంధాలు భౌతికదాడులకు దిగిన వాటిని ఎదురించి పార్టీ అభివృద్ధి పాటుపడిన నిఖార్సైన కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) కార్యదర్శి గంగాధరణి నాగేశ్వరరావు సంస్మరణ కార్యక్రమంలో బుధవారం కారేపల్లి మండలం విశ్వనాధపల్లిలో జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన వీరభద్రం మాట్లాడుతూ గంగాధరణి కుటుంబం సీపీఐ(ఎం) పెట్టని కోటగా నిలిచిందని కొనియాడారు. కడవరకు ఎర్రజెండా పట్టి పోరాడిన నాగేశ్వరరావు జీవితం స్పూర్తిదాయకమన్నారు. నాగేశ్వరరావు కుమారులు గంగాధరణి రవి, సతీష్ లకు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, వల్లభనేని మురళి, ఎస్‌కే.సైదులు, ఇమ్మడి నరసయ్య, మేస్త్రి సైదులు, వడ్డే రవి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# శోభాయమానంగా శోభాయాత్ర

### హిందూ సామ్రాజ్య విస్తరణకు శివాజీ స్ఫూర్తి

### ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ ఏకతా బైక్ ర్యాలీ

### దేశ భద్రతకు ఐక్యత కీలకం: హిందూ వాహిని నేత సాదు వెంకట రెడ్డి

**ఖమ్మం, ఫిబ్రవరి 19, మహా:** ఖమ్మం జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని బుధవారం హిందూ ఏక్తా బైక్ ర్యాలీ, శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ మీదుగా బయలుదేరిన ర్యాలీ వైరా నుండి జమ్మిబండ వరకు విజయవంతంగా కొనసాగింది. బైక్ ర్యాలీలో వేలాది మంది హిందూ యువకులు పాల్గొని తమ భక్తి, అభిమానం వ్యక్తం చేశారు. హిందూ వాహిని రాష్ట్ర సభ్యులు సాదు వెంకట రెడ్డి ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య స్థాపనలో చేసిన అత్యద్భుత సేవలను కొనియాడారు.



#### హిందూ ఐక్యతకు శివాజీ ప్రేరణ

సాదు వెంకట రెడ్డి మాట్లాడుతూ, "ఒకప్పటి ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల అమానుషంగా మత మార్పిడి కొనసాగుతున్న సమయంలో ఛత్రపతి శివాజీ తన సాహసం, ధైర్యంతో హిందూ సామ్రాజ్యాన్ని విస్తరించి హిందూ ధర్మాన్ని కాపాడారు. ఆయన చూపిన ధైర్యసాహసాలతోనే నేటి భారతదేశం హిందూ సంప్రదాయాలకు పట్టం కట్టగలుగుతోంది," అని అన్నారు.

#### దేశ భద్రతకు హిందూ ఐక్యత కీలకం

ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరగడానికి రాజకీయ పార్టీల అసమర్థతే కారణమని, దేశంలోని కుహన లౌకికవాదులు హిందూ ధర్మాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని సాదు వెంకట రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్ వంటి దేశాలను ఉపేక్షించడం ముప్పుగా మారుతోందని, దేశ భద్రత కోసం ప్రతీ పౌరుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏ, ఎన్‌పీఆర్ వంటి నిబంధనలు దేశ రక్షణను బలోపేతం చేయడానికి కావాల్సినవి. అయితే, కొన్ని రాజకీయ పార్టీలు వాటిని అడ్డుకోవడం హిందూ సమాజాన్ని వ్యతిరేకించే కుట్రలే," అని వ్యాఖ్యానించారు.

#### హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

శాంతిని ప్రేమించే హిందూ సమాజం తన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా హిందూ సమాజం రక్షణ కోసం ముందుకు రావాలని సూచించారు. "ప్రతి యువకుడు హిందుత్వం కోసం పోరాడి, సంస్కృతి పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి. శత్రువులకు అనుకూలంగా వ్యవహరించే రాజకీయం ధర్మపాలనకు ఆటంకంగా మారితే, హిందువుల ఐక్యతే ఆయుధంగా మారాలి," అని పిలుపునిచ్చారు.

#### కాషాయ ధ్వజాలతో ఊరేగింపు

ర్యాలీలో పాల్గొన్న హిందూ కార్యకర్తలు కాషాయ జెండాలు, ఛత్రపతి శివాజీ ధ్వజాలు ఎగురవేస్తూ హిందూత్వ నినాదాలు చేశారు. నగరంలో సందడి చేసిన ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది. శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని వివరిస్తూ యువత తమ భక్తిని చాటుకున్నారు.



#### శివాజీ జయంతి - హిందూ ఐక్యతకు నిదర్శనం

ఈ వేడుకలు హిందూ సమాజం ఐక్యతను చాటిచెప్పిన ఘట్టంగా నిలిచాయని, భవిష్యత్తులో హిందూ ధర్మ పరిరక్షణ కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని హిందూ వాహిని సభ్యులు అన్నారు.

#### శివాజీ మహారాజ్ గొప్పతనం

హిందూ రాజ్యాన్ని నిర్మించిన మహా వీరుడు ఛత్రపతి శివాజీ అని, ఆయన పాలనలో హిందువులకు గౌరవం లభించిందని హిందూ వాహిని నాయకులు అన్నారు. "జీజా బాయి ప్రేరణతో శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి, ముస్లిం పాలకుల నుండి హిందువులను రక్షించారు. ఆయన ధైర్యసాహసాలు, యుద్ధవ్యూహాలు, పరిపాలనా దక్షత నేటి పాలకులకు మార్గదర్శకంగా నిలుస్తాయి," అని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రపంచంలో ఉగ్రవాదం పెరగడానికి దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు కారణమని, వాటిని అణచివేయడానికి హిందూ సమాజం ముందుకు రావాలని హిందూ వాహిని నేతలు సూచించారు. "హిందువుల శాంతిస్వభావాన్ని శత్రువులు మన బలహీనతగా భావిస్తున్నారు. అందుకే, దేశ భద్రత విషయంలో రాజీ పడకుండా, హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి," అని అన్నారు.